# ప్రతి ఇంట్లో మన లబ్ధిదారులే..

- అన్నివర్గాలకూ తెలంగాణ ప్రభుత్వ పథకాలు
- బీఆర్ఎస్ పాలనపై అందరికీ భరోసా
- కార్యకర్తలు, ప్రతి ఇంటికెళ్లి ఓట్లు అభ్యర్థించాలి
- బూత్ కమిటీల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్



ఆమనగల్లు బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, నవంబర్ 21: తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ప్రతి ఇంట్లో మన లబ్ధిదారులే ఉంటారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. ఇంటింటి ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుసుకోవాలని, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరించి, కారు గుర్తుకు ఓటేయాలని కోరాలని సూచించారు. తొమ్మిది రోజుల పాటు అలుపెరుగకుండా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని బీఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని 22 వార్డులకు సంబంధించిన బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బూత్ కమిటీల నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లాలని, కారుగుర్తుకు ఓటు వేసేలా ఓటర్లను చైతన్యం చేయాలని చెప్పారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన లబ్ధిదారులను మన ప్రచారంలో భాగస్వాములను చేసుకొని ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో మూడోసారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటారనే విషయాలను ఓటర్లకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేగా తనను మరోసారి ఆశీర్వదిస్తే, మరింత అభివృద్ధి చేస్తాననే విషయాలను ప్రచారంలో చెప్పాలని బూత్ స్థాయి నాయకులకు వివరించారు. కాలనీల వారీగా కమిటీలు వేసుకుని ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న మోసపూరిత ప్రచారాలను తిప్పికొట్టాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు బోజిరెడ్డి తాహెర్, మనోహర్‌రెడ్డి, సైదులు, నగేశ్ పాల్గొన్నారు.

### పథకాలు అర్థమయ్యేలా వివరించండి

ఆమనగల్లు, నవంబర్ 21: పోలింగ్ బూత్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు. మండల పోలింగ్ బూత్ కమిటీల సమావేశం పట్టణ సమీపంలో ఓ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఎలక్షన్‌లో ప్రతి ఓటు కీలకమైందని, ఓటింగ్ శాతం పెరిగేలా బూత్ కమిటీలు చూడాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, నిట్ట నారాయణ ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సుస్థిర పాలన

- సీఎం కేసీఆర్‌తోనే మరింత అభివృద్ధి
- ఆమనగల్లు మున్సిపాలిటీలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



ఆమనగల్లు 9వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

ఆమనగల్లు, నవంబర్ 21: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఆమనగల్లు మండలంలోని 13 పంచాయతీలతో పాటు ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజారంజక మ్యానిఫెస్టోను చూపి కారు గుర్తుకు ఓటు వేయాలని, జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, కౌన్సిలర్ కమఠం రాధమ్మ, సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, గుత్తి బాలస్వామి, కమఠం వెంకటయ్య, వంకేశ్వరం భీమయ్య, జయరాం, జంతుక అల్లాజీ, ఎనుమల్ల రమేశ్, తోట కృష్ణ, బీఆర్ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు కొమ్ము ప్రసాద్, డేరంగుల వెంకటేశ్, జంతుక కిరణ్, చలిచీమల సతీశ్, లండం యాదయ్య, నూతనగంటి భాస్కర్, డొక్క పురుషోత్తం, సైదులు, నాగిళ్ల జగన్, కంబాలపల్లి అల్లాజీ, గుజ్జరి గోపి, ఎడవల్లి రమేశ్, మైసయ్య, కొమ్ము వెంకటయ్య, వస్పుల రంజిత్, జంతుక శివ, హనీఫ్, అక్బర్, అప్సర్, చాంద్ పాషా, వరికుప్పల గణేశ్, బోల్లు గణేశ్, కడమంచి రాము, రేపని శివ, జహంగీర్ పాషా, హైమద్ పాషా, రమేశ్, రాములు, దార యాదయ్య, వస్పుల శేఖర్, లండం మహేశ్, గణేశ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే..



కడ్తాల్ : ముద్విన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు

కడ్తాల్, నవంబర్ 21: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అంధకారం తప్పదని, వ్యవసాయం పూర్తిగా ఆగమైతదని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముద్విన్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకు న్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులకు కన్నీళ్లే మిగులుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ కోసం అర్ధరాత్రి బావుల దగ్గరికి వెళ్లే రోజులు మళ్లీ వస్తాయని తెలిపారు. వ్యవసాయానికి 24గంటల కరెంట్ కావాలంటే కారు గుర్తుకు ఓటేసి జైపాల్‌యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు లక్ష్మీనర్సింహారెడ్డి, యాద య్య, ఎంపీటీసీ గోపాల్, ఉప సర్పంచ్ వినోద్, పీఏసీసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, బీఆర్ఎస్, రైతుబంధు గ్రామాధ్యక్షులు రాజు, జంగయ్యయాదవ్, వార్డు సభ్యుడు మహేశ్, నాయకులు గంప శ్రీను, గోపాల్, హర్యానాయక్, శ్రీరాములు, లక్ష్మయ్య, మహేందర్, అంజి, జంగయ్య, శ్రీకాం త్, శ్రీశైలం, సాయి, శ్రీను, భాస్కర్, రాఘవేందర్, రాములు, రాజు, ప్రశాంత్, శివ పాల్గొన్నారు.

### జైపాల్‌యాదవ్ మద్దతుగా కూతుళ్ల ప్రచారం



కడ్తాల్‌లో ప్రచారం చేస్తున్న జైపాల్‌యాదవ్ తనయలు

కడ్తాల్, నవంబర్ 21: మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా జైపాల్‌యాదవ్ మద్దతుగా కూతుళ్లు సంగీత, వాణి, జ్యోతి, అల్లుడు ప్రసాద్ ముమ్మర ప్రచారం చేస్తున్నారు. మంగళవారం కడ్తాల్ గ్రామంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డితో కలిసి వారు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పథకాలను, మ్యానిఫెస్టో ప్రతులను ప్రజలకు అందిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పథకాలతో అన్ని వర్గాలు బాగుపడ్డాయని తెలిపారు. 24 గంటల కరెంట్‌తో వ్యవసాయం పండుగలా మారిందని, ప్రచారంలో వారివెంట వార్డు సభ్యులు గణేశ్‌గౌడ్, రామచంద్రయ్య, బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు ఇర్షాద్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్, రైతుబంధు గ్రామాధ్యక్షుడు నర్సింహ, నాయకులు రవి, నాగార్జున్, సురేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత

కడ్తాల్, నవంబర్ 21: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రేపని మల్లేశ్ అనారోగ్యానికి గురై ఇంటి వద్దే ఉంటున్నాడు. మంగళవారం కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్‌తో మల్లేశ్‌ని పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని, దవాఖాన ఖర్చుల కోసం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, రైతుబంధు సమితి గ్రామాధ్యక్షులు వెంకటేశ్, నర్సింహ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం

కడ్తాల్, నవంబర్ 21: మండలంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని కడ్తాల్ జెడ్పీటీసీ, రాధాకృష్ణ ట్రస్టు చైర్మన్ దశరథ్‌నాయక్ అన్నారు. మండలంలోని ముద్విన్‌కు చెందిన జంగం శంకరయ్య నాలుగు రోజుల కిందట మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ మంగళవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ట్రస్టు తరపున రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

### ఆమనగల్లు గిడ్డంగి తనిఖీ

ఆమనగల్లు, నవంబర్ 21: నిర్దేశిత గడువులోగా చౌకధర దుకాణాలకు ప్రజాపంపిణీ బియ్యం చేరవేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ రఘునందన్ స్పష్టం చేశారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలోని పౌరసరఫరాల సంస్థ గిడ్డంగిని ఆయన తనిఖీ చేశారు. గిడ్డంగి నుంచి రేషన్ ఆలస్యంగా అందుతుందని కొందరు డీలర్లు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈనేపథ్యంలోనే గిడ్డంగి నిర్వహణ తీరుపై ఆరా తీశారు. ఎన్ని లారీలకు అనుమతి ఉంది? గోడౌన్‌లో ఉన్న నిల్వల పరిమాణం ఎంత అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

### ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

ఆదిబట్ల, నవంబర్ 21 : ఓ ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళవారం జరిగింది. ఎస్ఐ కృష్ణయ్య వివరాల ప్రకారం. భద్రాదికొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామానికి చెందిన పద్దంప్లేమింగ్ క్రిష్(17) తుర్కయాంజాల్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ బైపీసీ చదువుతున్నాడు. మంగళవారం తెల్లవారు జామున విద్యార్థులు స్టడిఅవర్ కోసం బయటకు వచ్చారు. అనంతరం తన రూంలోకి వెళ్లాడు. గది లోపలి నుంచి గడియ పెట్టుకుని ఉరేసుకున్నాడు. స్నేహితులు వెళ్లి చూడగా మృతి చెంది ఉండటంతో ప్రిన్సిపాల్‌కు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసలు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### ఓటు హక్కును వినియోగించుకోవాలి

కడ్తాల్, నవంబర్ 21 : ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అడిషనల్ డీసీపీ క్రైమ్స్ జీ.నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని ఏక్వాయిపల్లి గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలను ఎవరూ వ్యక్తిగతంగా తీసుకోవద్దని, ఆవేశాలకు లోనుకావొద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారినైనా ఉపేంక్షించామని వివరించారు.